# గొర్రెల పెంపకందారుల సహకార సంఘం లిమిటెడ్,

## (నమూనా బైలాలు)

| | |
|---|---|
| సంఘము పేరు | :- ............................................................ |
| | ............................................................ |
| చిరునామా | :- ............................................................ |
| రిజిస్టర్ నెంబర్ మరియు తేది | :- |
| సంఘం పని ప్రారంభించిన తేది | :- |
| అనుబంధింపబడిన సంఘాలు | :- ............................................తేది............ |
| | ............................................తేది............ |
| | ............................................తేది............ |
| సంఘ వ్యాపార విస్తీర్ణం | 1) ............................................................ |
| | 2) ............................................................ |
| | 3) ............................................................ |
| | 4) ............................................................ |
| | 5) ............................................................ |



# గొర్రెల పెంపకందారుల సహకార సంఘం లిమిటెడ్,

## బైలాలు (ఉపనిబంధనావళి)

**1) సంఘం పేరు మరియు చిరునామా :**

ఈ సంఘం ................................................గొర్రెల పెంపకందారుల సహకార సంఘం లి., అనే పేరుతో, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం, 1964ను అనుసరించి, తేది ..................న, రిజిస్టర్ నెంబర్ ................. తో రిజిస్టర్ చేయబడినది. దీని చిరునామా ప్రస్తుతం ఈ క్రింది విధంగా ఉన్నది.

గ్రామము :-

పోస్ట్ :-

మండలం :-

జిల్లా :-

పిన్‌కోడ్ :-

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం**

(సంఘం పేరులో గాని, చిరునామాలో గాని ఏదేని మార్పు సంభవించిన ఎడల ఆ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల రిజిస్ట్రార్ వారికి లేదా వారిచే అధికారమోయబడిన సంబంధిత అధికారికి 30 రోజులలోగా తెలియపరచవలెను. మార్పుకు సంబంధించి విరివిగా ప్రచారం చేయవలెను. సంఘం పేరు, చిరునామా, రిజిష్టర్ నెంబర్‌తో కూడిన బోర్డును సంఘ కార్యాలయం ముందు స్పష్టంగా కనబడునట్లు ఏర్పాటు చేయవలెను).

2) వ్యాపార విస్తీర్ణం :- ఈ సంఘం యొక్క వ్యాపారం లేదా కార్యకలాపాలు దిగువ సంబంధించి రెవెన్యూ గ్రామాలకు పరిమితమై ఉండును.

| | |
|---|---|
| 1 .......................................... | 2..................................... |
| 3 ........................................... | 4..................................... |
| 5 ............................................ | 6................................. |
| 7 ............................................ | 8..................................... |

**2ఎ. సహకార సూత్రములు :** 1) కొంత మంది వ్యక్తులు తమ ఉమ్మడి ఆర్థిక సామాజిక, సాంస్కృతిక అవసరాలను, ఆశ్రయాలను ఉమ్మడి యాజమాన్యంతో మరియు

ప్రజాస్వామ్య నియంత్రణ కలిగిన సంస్థ ద్వారా నెరవేర్చుకునే నిమిత్తం స్వచ్ఛంధంగా కలిసి ఏర్పరచుకున్నదే సహకార సంఘం అని పిలువబడుతుంది.

2) ప్రధాన సహకార సూత్రాలు ఏవనగా

ఎ) స్వేచ్ఛాపూర్వక మరియు సార్వజనిక సభ్యత్వం :- సహకార సంఘాలు స్వచ్ఛంద సంస్థలు. వీటి సేవలను వినియోగించుకోవాలనుకునే వారు మరియు సభ్యత్వ బాధ్యతలను నిర్వహించడానికి ఇష్టపడిన వారంతా లింగ, సాంఘిక, జాతి, రాజకీయ, మతాలకు అతీతంగా సభ్యత్వం పొందగలరు.

బి) సభ్యులచే ప్రజాస్వామ్య నియంత్రణ :- సంఘ విధానాల రూపకల్పనలో మరియు నిర్ణయాలు చేయడంలో చురుకుగా పాల్గొనే సంఘ సభ్యులచే, నియంత్రించబడే ప్రజాస్వామ్య సంస్థలు సహకార సంఘాలు. ఎన్నికైన స్త్రీ, పురుష ప్రతినిధులు సభ్యులకు జవాబుదారీ వహించవలసి ఉండును.

సి) సభ్యుల ఆర్థిక భాగస్వామ్యము :- సంఘ మూలధనం సభ్యులచే సమకూర్చబడి, ప్రజాస్వామ్యబద్ధంగా నియంత్రించబడుతుంది.

డి) స్వతంత్ర ప్రతిపత్తి మరియు స్వేచ్ఛ :- సహకార సంఘాలు సభ్యులచే నియంత్రించబడే స్వతంత్రప్రతిపత్తి కలిగిన, స్వయం సహాయక సంస్థలు.

ఇ) విద్య, శిక్షణ మరియు సమాచారం :- సహకార సంఘాలు తమ సభ్యులకు, ఎన్నికైన ప్రతినిధు, మేనేజర్లు ఉద్యోగులకు సంఘాభ్యున్నతికి సమర్ధవంతంగా సేవలందించేలా విద్య, శిక్షణ, సమాచారం అందజేస్తాయి.

ఎఫ్) సహకార సంఘాల మధ్య సహకారం :- సహకార సంఘాలు స్థానిక, జాతీయ, ప్రాంతీయ, అంతర్జాతీయ సంస్థలలో కలిసి పనిచేస్తూ తమ సభ్యులకు అత్యంత సమర్ధవంతంగా సేవలందించడంతోపాటు, సహకారోద్యమాన్ని బలోపేతం చేస్తాయి.

జి) సమాజ శ్రేయస్సు :- సహకార సంఘాలు తమ సభ్యులు ఆమోదించిన విధానాల ద్వారా తమ తమ సమాజాల నిరంతరాభివృద్ధికై కృషి చేస్తాయి.

**విలువలు :** సహకార సంఘాలు స్వయం సహాయం, స్వయం బాధ్యత, ప్రజాస్వామ్యం, సమానత్వం, సమత్వం, ఏకత్వం అనే విలువలపై ఆధారపడి పనిచేస్తాయి. సహకారోద్యమ నిర్మాతల మార్గదర్శకంగా నైతిక విలువలైన నిజాయితీ,



పారదర్శకత్వం, సామాజిక బాధ్యత, ఇతరుల గురించి శ్రద్ధ తీసుకోవడం లాంటి వాటిని సహకార సంఘాల సభ్యులు విశ్వసిస్తారు.

**2బి** **నిర్వచనములు :-** ఈ బైలాలలో ప్రయోగింపబడిన దిగువ సూచించిన పదములకు అర్థం దిగువ సూచించిన విధంగా భావించుకోవాలి.

ఎ) 'చట్టం' అనగా ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం, 1964 (7వ చట్టం).

బి) 'నియమములు' అనగా ఆం.ప్ర.సహకార సంఘాల నియమాలు, 1964,

సి) బైలాలు (ఉపనిబంధనావళి) అనగా ఈ సంఘం యొక్క బైలాలు.

డి) రిజిస్ట్రార్ అనగా ఆం.ప్ర.సహకార సంఘముల రిజిస్ట్రార్ లేదా రిజిస్ట్రార్ యొక్క అధికారములు అప్పగించబడిన ఇతర అధికారి.

ఇ) రాష్ట్ర ప్రభుత్వం అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం.

ఎఫ్) ఈ బైలాలలో నిర్వచింపబడక పోయినప్పటికి, ఉపయోగింపబడిన పదములకు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం, 1964 మరియు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల నియమములు, 1964లో ఏ అర్థం ఇవ్వబడినదో అదే అర్థమును ఇక్కడ కూడా చెప్పుకోవలెను.

## 3. సంఘ ఉద్దేశ్యములు :-

1) గొర్రెల కొనుగోలు నిమిత్తం సభ్యులకు ఆర్థిక సహాయం చేయుట ;
2) సభ్యులకు అవసరమైన గొర్రెలను కొనుటలోకాని, వారి దగ్గర ఉన్న గొర్రెలను అమ్ముటలో కాని సమిష్టిగా వ్యవహరించుట ;
3) గొర్రెల పెంపకంలో నూతన పద్ధతులను ప్రవేశపెట్టుట ;
4) సభ్యుల గొర్రెలకు మేతను ఏర్పాటు చేయుట ;
5) గొర్రెల పెంపకానికి సంబంధించిన సమాచారాన్ని అందజేయుట ;
6) గొర్రెల పెంపకంలో సభ్యులకు విద్య, ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయుట ;
7) సభ్యులలో పొదుపు, పరస్పర సహాయాన్ని పెంపొందించుట;
8) ప్రభుత్వం నుండి సేకరించిన రుణములను, సబ్సిడీని సభ్యులకు పంచుట ;
9) సభ్యుల ఇతర అవసరాలను నెరవేర్చడంలో ఏజెంట్‌గా వ్యవహరించుట ;

10) సహకార సూత్రాలు, విలువలు, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం, 1964 మరియు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల నియమాలు, 1964కు లోబడి సంఘ ఉద్దేశ్యముల సాధనకు, సభ్యుల మెరుగైన జీవనానికి ఉపయోగపడి ఇతర కార్యక్రమాలను చేపట్టుట ;

4 **సభ్యుల బాధ్యత (పూచీ) :–** సంఘ సభ్యుల బాధ్యత వారు చెల్లించిన వాటాధనమునకు మాత్రమే పరిమితమై ఉండును.

5 **వాటాధనం :–** సంఘ అధీకృత మూలధనం వాటా ఒక్కంటికి రూ... చొప్పున, మొత్తం........ వాటాల రూపంలో రూ...... ఉండును.

(సభ్యులు తమకు కేటాయించిన వాటాలకు సంబంధించిన మొత్తాన్ని ఏక మొత్తంగా ముందుగానే చెల్లించవలెను)

6 సభ్యత్వమునకు అర్హత :– 18 సంవత్సరాలు పైబడి, మతిస్థిమితం కలిగి ఉండి, సంఘ వ్యాపారాన్ని వినియోగించుకునే లేదా నిర్వహించగల అర్హత కలిగి, సంఘ వ్యాపార విస్తీర్ణంలో నివసిస్తూ, ఒకటి లేక రెండు గొర్రెలనైనా కనిష్టంగా కలిగి ఉండి, గొర్రెల పెంపకం కులవృత్తిగా కలిగిన ఏ వ్యక్తి అయినా సంఘంలో సభ్యుడిగా చేరవచ్చు. సభ్యులుగా చేరే వారందరూ ఒకే వర్గానికి చెంది ఉండవలెను.

సంఘంలో సభ్యత్వం పొందే అర్హత ప్రభుత్వానికి ఉంటుంది. సభ్యులకు సేవలను అందించగలిగే స్థితిలో ఉన్నప్పుడు మాత్రమే సంఘం వ్యక్తులకు లేదా సంఘాలకు సంఘ సభ్యత్వమును ఇవ్వవలెను.

7 సభ్యత్వ దరఖాస్తు :– సంఘంలో సభ్యత్వాన్ని తీసుకోగోరే వ్యక్తి సంఘ కార్యదర్శి పేరుతో దరఖాస్తు వ్రాయవలెను. నిర్ణీత ఫారమేదైనా ఉన్న ఎడల ఆ ఫరంలో మాత్రమే దరఖాస్తు చేయవలెను. ఆ దరఖాస్తులో సదరు దరఖాస్తుదారుడు తాను ఇదివరలో ఏ సంఘములలో సభ్యత్వం కలిగి ఉన్నాడో, సభ్యత్వం తీసుకున్న తేదీలు, చెల్లించిన వాటాధనం, పొందిన సేవలు మొదలైన వివరములను పొందుపర్చవలెను.

సంఘ కార్యదర్శి తనకు అందిన సభ్యత్వ దరఖాస్తులను పాలక వర్గానికి, పాలకవర్గం మహాజనసభకు సిఫారసు చేయవలెను. మహాజన సభ సభ్యత్వ ప్రవేశమును అనుమతించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. సభ్యత్వ అర్హతలు కలిగి



ఉన్న వ్యక్తికి సంఘం తన సేవలను అందించగలిగిన స్థితిలో ఉన్నప్పుడు మాత్రమే సభ్యత్వము ఇవ్వవలెను. సభ్యత్వం ఇవ్వడానికి నిరాకరింపదలిచిన ఎడల అందుకుగల కారణములను జనరల్ బాడీ తీర్మానమును చేసిన 15 రోజుల లోపుగాని, లేదా సభ్యత్వం కొరకు దరఖాస్తు చేసుకున్న తేదీనుండి 60 రోజుల లోపుగాని వ్రాత పూర్వకముగా సదరు వ్యక్తికి రిజిస్టర్ పోస్ట్ ద్వారా తెలియపరచవలెను.

సంఘం ఒక వ్యక్తిని సభ్యునిగా చేర్చుకున్న వెంటనే అతని పేరును సంబంధిత రిజిష్టర్‌లో నమోదు చేయవలెను. ప్రతి సభ్యునికి సంఘ కార్యదర్శి అధ్యక్షుడు సంతకం చేసిన సంఘ సీలుతో కూడిన ఫోటో గుర్తింపు కార్డును అందజేయవలెను.

**ఎ) సభ్యత్వ అనర్హతలు :–** ఈ క్రింది అనర్హతలు గల వ్యక్తి సంఘంలో సభ్యత్వం పొందడానికి గాని, లేదా ఇదివరకే సభ్యుడిగా చేర ఉంటే కొనసాగుటకు గాని అనర్హుడు.

1) దివాలా తీసినట్లుగా ప్రకటింపబడుట లేదా దివాలాదారునిగా నిర్ణయింపవలసినదిగా దరఖాస్తు పెట్టుకొని ఉన్నా లేదా విడుదలకాని దివాలాదారునిగా ఉన్నా ;

2) అనైతిక లేక నీతి బాహ్యమైన నేరము చేసినందులకు శిక్షింపబడి, అట్టి శిక్ష ఇంకనూ రద్దుకాకుండా ఉన్నా లేక శిక్షాకాలము ముగిసిన తేదీ నుండి మూడు సంవత్సరాల కాలం గడిచి యుండకపోయినా ;

3) సంఘంలోగాని, దానికి ఆర్థిక సహాయము చేయు బ్యాంక్‌లోగాని, ఆ బ్యాంక్ నుండి ఆర్థిక సహాయం పొందుతున్న ఇతర సంఘములో గాని వేతనముతో కూడిన ఉద్యోగమును చేయుచున్నా ;

4) ఈ చట్టం క్రింద సభ్యత్వం నుండి బహిష్కరింపబడి, బహిష్కరణ తేదీ నుండి ఒక సంవత్సరకాలం పూర్తికాక పోయినా ;

5) సంఘ లక్ష్యాలకు విరుద్ధమైన వ్యాపారముగా రిజిస్ట్రార్‌చే ప్రకటింపబడిన వ్యాపారమును చేయుచున్నా ;

6) సంఘ బైలాలలో పేర్కొనబడిన మేరకు కనీస వ్యాపారం చేయకపోయినా, లేదా సంఘం అందిస్తున్న కనీస సేవలు, సౌకర్యములను

వినియోగించుకోలేకపోయినా;

7) ముందుగా అనుమతి పొందకుండా రెండు సంవత్సరాల వ్యవధిలో వరుసగా రెండు సర్వసభ్య సమావేశాలకు హాజరుకాకపోయినా ;

8) సంఘ నిబంధనల మేరకు తనకు సంబంధించిన సమాచారాన్ని సంఘానికి అందించడంలో విఫలమైనా ;

## 8 సభ్యుని యొక్క హక్కులు :-

1) సంఘం కల్పించు సౌకర్యములు, సేవలు పొందే హక్కు ;

2) అర్హతలు కలిగి యున్నచో ఓటు చేయు లేదా పాలకవర్గానికి పోటీచేయు హక్కు

3) సంఘ బైలాలు, ఆస్తి అప్పుల పట్టిక, లాభనష్టాల ఖాతా, వర్తకపు ఖాతా, సభ్యుల జాబితా మొదలైన వాటిని సంఘ ఆవరణలో, కార్యాలయపు పనివేళల్లో ఉచితంగా పరిశీలించే హక్కు ;

4) తనకు సంబంధించిన లావాదేవీలను వ్రాసి ఉంచినట్టి పుస్తకములు లేదా రికార్డుల భాగములను తనిఖీ చేయుహక్కు ;

5) లిఖిత పూర్వకంగా కోరుతూ, నిర్ణయింపబడిన రుసుమును చెల్లించుట ద్వారా పైన తెలిపిన ఏదేని పత్రముల నఖలు ను రుసుమును చెల్లించిన నాటినుండి 30 రోజులలోపు పొందే హక్కు ;

## 9 సంఘ సేవలు పొందుటకు సభ్యుల అర్హత :-

సంఘములో సభ్యుడుగా చేరిన నాటినుండి సంఘ బైలాల ప్రకారం సంఘం అందించే అన్ని రకాల సేవలను పొందుటకు ప్రతి సభ్యుడు అర్హత కలిగి యుండును. అయితే ఈ సంఘ ఉద్దేశ్యములకు సమానంగా ఉన్న మరో సంఘంలో ఇదివరకే సభ్యుడిగా ఉండి, ఆ సంఘం యొక్క సేవలను పొంది ఉండిన ఎడల, ఈ సంఘం నుండి సేవలను పొందడానికి రిజిస్ట్రార్ నుండి వ్రాతపూర్వకమైన అనుమతి తెస్తేతప్ప అర్హుడుకాదు.

## 10 వాటాల గరిష్ట పరిమితి మరియు ప్రవేశరుసుము :-

ప్రతి సభ్యుడు సంఘంలో ఒక వాటానైనా తీసుకొనవలెను. ఏదేని సంఘం లేదా ప్రభుత్వం తప్ప, వ్యక్తిగతంగా ఏ సభ్యుడు కూడా సంఘ మూలధనంలో 1/5వ వంతుకుమించిన వాటాలను కలిగి ఉండరాదు.

ప్రతి సభ్యుడు వాటి ఒక్కంటికి రూ॥ .... ప్రవేశరుసుమును చెల్లించవలెను. అలాగే బదిలీ చేయబడిన వాటాలకు కూడా ప్రవేశరుసుములను చెల్లించవలెను. కాని ప్రవేశ రుసుము గరిష్టంగా రూ॥....లకు మించరాదు. అయితే చనిపోయిన సభ్యుల వాటాల విషయంలో అతనిచే నియమింపబడిన వారిని గానీ, అతని వారసులుగాని పొందితే ప్రవేశ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం నుండి వచ్చిన వాటాధనమునకు ప్రవేశ రుసుము మినహాయింపుకలదు.

## 11 షేర్ సర్టిఫికెట్ :-

ఎ) సభ్యుడు తాను తీసుకున్న వాటాల విలువ మొత్తాన్ని చెల్లించిన తరువాత సంఘ అధ్యక్షుడు, కార్యదర్శి సంతకము చేసి, సంఘ ముద్రతో కూడిన షేర్ సర్టిఫికెట్‌ను అతనికి అందజేయవలెను.

బి) షేర్ సర్టిఫికెట్ పోయిన సందర్భంలో పాలకవర్గం సదరు షేర్ సర్టిఫికెట్‌కు సంబంధించిన వివరములను ప్రకటనల ద్వారా తెలియపరిచి, సభ్యునకు డూప్లికేట్ సర్టిఫికెట్ ఇవ్వవచ్చును. డూప్లికేట్ సర్టిఫికెట్ జారీ విషయంలో ఎవరైనా ఆక్షేపణ తెలిపిన ఎడల దానిపై పాలకవర్గం నిర్ణయమే తుది నిర్ణయం. సర్టిఫికెట్ శిథిలావస్థలో ఉన్నప్పుడు లేదా చినిగిపోయి ఉన్నప్పుడు సభ్యుడు దానిని సంఘానికి అందజేయాలి. అలాంటి వాటిని పాలక వర్గం రద్దు పరిచి, దాని స్థానంలో వేరొక సర్టిఫికెట్‌ను ఇవ్వవచ్చును. అయితే సభ్యుడు నిర్ణీత రుసుమును (రూ. ...) చెల్లించాల్సి ఉంటుంది.

## 12 సభ్యుని యొక్క వాటాలను లేక హక్కులను బదలాయించుట :-

కనీసం ఒక సహకార సంవత్సరం పూర్తయితేనే తప్ప ఏ సభ్యుడూ తన వాటాలను గాని, వాటిపై అతనికున్న హక్కులను గాని ఇతరులకు బదలాయింపు చేయుటకు అనుమతించబడదు. బదలాయింపు పొందేవారు కూడా సంఘంలో సభ్యుడై ఉండాలి. అట్టి బదలాయింపుకు మహాజన సభ అనుమతితో పాటు, బదలాయింపు పొందిన వారిపేరు వాటాల బదిలా రిజిస్టర్‌లో నమోదు చేయబడినవే తప్ప చెల్లుబాటు కాదు.

## 13 (ఎ)సభ్యుడు తన వాటాధనమును వాపసు తీసుకొనుట :-

1) ఏ సభ్యుడైనా తాను సంఘంలో చేరిన నాటినుండి ఒక సంవత్సరంలోపు తన వాటాధనమును వాపసు తీసుకొనుటకు గాని, సభ్యత్వ విరమణ కొరకు రాజీనామా చేయుటకు గాని అనుమతించబడదు. నిర్ణీత గడువు ముగిసిన పిదప పాలకవర్గం అనుమతితో సభ్యుడు తన వాటాధనమును వాపసు తీసుకోవడం గాని లేదా రాజీనామా చేయడంగాని చేయవచ్చును. అయితే అతను సంఘమునకు అప్పు రూపంలో గాని లేదా ఇతర రూపంలోగాని బాకీ పడి ఉండకూడదు. ఒకసారి వాటాధనమును వాపసు తీసుకున్నప్పుడు తిరిగి ఒక సంవత్సరం గడిచేంతవరకు సభ్యత్వమునకు అర్హుడుకాదు.

2) తన అప్పులను పూర్తిగా చెల్లించడంతోపాటు ఇతరుల అప్పులకు హామీగా లేని సభ్యుడు రాజీనామా చేయాలనుకుంటే తన రాజీనామా పత్రమును రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సంఘమునకు పంపవలెను. అయితే పాలకవర్గం ఆమోదించి తేదీనుండి మాత్రమే ఆ రాజీనామా అమలులోనికి వచ్చును.

3) రాజీనామా చేసిన సభ్యునికి సంబంధించిన వాటాధనమును మరియు ప్రకటించబడిన డెవిడెండ్‌ను చెల్లించవలెను. అయితే అతని నుండి సంఘానికి రావలసిన మొత్తమేదైనా యున్న ఎడల మినహాయించుకొని మిగిలిన మొత్తాన్ని మాత్రమే చెల్లించవలెను.

4) ఏ సంవత్సరంలోనైనా వాపసు చేసే వాటాధనం మొత్తం గత సంవత్సరపు మార్చి 31 తేదీన సంఘంలో ఉన్న మొత్తం వాటాధనంలో పదింట ఒక వంతుకు మించి ఉండరాదు.

5) సంఘ వ్యవహారిక విస్తీర్ణం నుండి సభ్యుడు తన నివాసమును బయటకు మార్చుట వలనగాని, మరే ఇతర కారణములవల్ల గాని సభ్యత్వం అర్హత కోల్పోయిన ఎడల పాలక వర్గం అతని పేరును సభ్యుల పట్టిక నుండి తొలగించి, అతనికి రావలసిన వాటాధనం, ప్రకటింపబడిన డివిడెండ్‌ను ఇచ్చివేయవలెను. అయితే ఆ విధంగా ఇచ్చివేయుటకు ముందే బాకీదారుగా గాని, జామీనుదారుగా గాని అతని నుండి అసలు రూపంలో గాని లేదా వడ్డీరూపంలో గాని ఎదైని మొత్తం సంఘానికి రావలసి ఉంటే ఆ మొత్తాన్ని మినహా ఎంచుకొనవలెను.



### (బి) అనర్హుడైన సభ్యున్ని తొలగించుట :-

ఎవరైనా వ్యక్తి సభ్యత్వ అర్హతలు లేకున్నా లేదా అనర్హతలు కలిగి ఉన్నా సంఘంలో సభ్యత్వం పొంది, కొనసాగుచుండిన ఎడల అతనిని మహాజన సభ తనంత తానుగా గాని లేక సంఘం యొక్క ఎవరేని సభ్యుడు లేదా ఫైనాన్సింగ్ బ్యాంక్ అభ్యర్ధనపై గాని తొలగించవలెను.

అయితే ఆ సభ్యుడిపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చుటకు అతనికి అవకాశం ఇచ్చిననే తప్ప అతనిని తొలగించారు. సభ్యున్ని తొలగిస్తూ చేసిన తార్మానపు ప్రతిని సదరు వ్యక్తికి అందజేసిన పిదపనే అతడు ఆ సంఘ సభ్యత్వం నుండి విరమించినట్లు భావించాలి.

## 14 నామ నిర్దేశము (నామినీ)

ఎ) సంఘ సభ్యుడు తాను ఒకవేళ మరణిస్తే, తన తదనంతరం తనకు రావలసిన వాటాధనం, వడ్డీ తదితర మొత్తాలు ఎవరికి సంక్రమించాలో ఉదహరిస్తూ ఫారం 'ఐ' లో నిర్దేశించిన ప్రకారం ఒకరిని గాని లేదా అంతకన్నా ఎక్కువ మందిని గాని నామినిగా నియమించవచ్చు అయితే నామినీల సంఖ్య సంఘంలో సభ్యుడు కలిగి ఉన్నా వాటాలకన్నా అధికంగా ఉండరాదు. తన జీవితకాలంలో ఆ నామినేషన్‌ను సవరించవచ్చు లేదా పూర్తిగా రద్దుచేయవచ్చు. నామినేషన్ ఏర్పాటు, సవరణ, రద్దు విషయంలో సదరు పత్రంపై ఇద్దరు సాక్షుల సమక్షంలో సభ్యుడు సంతకం చేసి ఉండడమేగాక నామినేషన్ కొరకు కేటాయించబడిన పుస్తకంలో రికార్డు కాబడి ఉంటేనే చెల్లుబాటు అవుతాయి.

బి) సభ్యుడు నామినీ నియామకం చేసి ఉండని ఎడల అతని మరణానంతరం సంఘం నిబంధనల ననుసరించి పాలకవర్గాల వారసున్ని నిర్ణయించి అతనికి వారికి మరణించిన సభ్యునికి చెందిన వాటాధనం, ఇతర మొత్తాలను చెల్లించవలెను. అయితే ఈ విధంగా చెల్లించే ముందు కనీసం ఇద్దరు సభ్యుల నుండి సదరు చెల్లింపు మేరకు జామీను తీసుకొనవలెను.

## 15 గత సభ్యుని బాధ్యత :-

ఎ) సభ్యుడు రాజీనామా ద్వారా సభ్యత్వం నుండి విరమించుకోవడం, లేదా అనర్హతలు కలిగి ఉన్నా కారణంగా సభ్యత్వం నుండి బహిష్కరించడం, లేదా సభ్యుడు మరణించడం వల్ల ఒక సభ్యుని సభ్యత్వం ముగిసిపోతుంది. అయినప్పటికి ఆ సభ్యుల బాధ్యత మాత్రం ముగిసిపోదు. సభ్యత్వం నుండి విరమించుకున్న నాటి నుండి రెండు సంవత్సరాల కాలపరిమితి ముగిసేవరకు సంఘ రుణములకు అతని బాధ్యత కొనసాగుతుంది. అలాగే మరణించిన సభ్యుని ఎస్టేట్ యొక్క బాధ్యత సభ్యుడు మరణించిన నాటి నుండి రెండు సంవత్సరాల కాలపరిమితి వరకు కొనసాగును.

బి) పైన చెప్పబడిన దానితో నిమిత్తం లేకుండా ఆం.ప్ర. సహకార సంఘాల చట్టం, 1964లోని 64వ సెక్షన్ ప్రకారం సంఘాన్ని మూసివేయాలని ఉత్తర్వులు జారీ అయిన సందర్భంలో అట్టి ఉత్తర్వుల జారీ రెండు సంవత్సరాలలోపు సభ్యత్వం నుండి విరమించుకున్న గత సభ్యుని బాధ్యత లేదా మరణించిన సభ్యుని యొక్క ఎస్టేట్ బాధ్యత లిక్విడేషన్ ప్రక్రియ పూర్తియగునంతవరకు కొనసాగును. అయితే ఆ బాధ్యత సందర్భాన్ని బట్టి సభ్యత్వం నుండి విరమించుకున్న నాటికి లేదా సభ్యుడు మరణించిన నాటికి ఉన్నా సంఘపు రుణములకు మాత్రమే పరిమితమై ఉండును.

## 16 సంఘ విధులు :-

సంఘం సాధారణంగా ఈ క్రింద పద్ధతులలో నిధులను సేకరించవచ్చును.

1) సభ్యుల నుండి వాటాధనం మరియు త్రిఫ్ట్ డిపాజిట్లు
2) ప్రవేశరుసుము మరియు బదిలీ రుసుము
3) డిపాజిట్లు
4) ప్రభుత్వం నుండి వాటాధనం
5) ప్రభుత్వ రుణములు
6) రిజిస్ట్రార్ అనుమతితో ఇతర సంస్థల నుండి అప్పులు
7) విరాళములు
8) సబ్సిడీలు మరియు గ్రాంట్లు
9) జాతీయ మరియు వాణిజ్య బ్యాంకుల నుండి రుణములు
10) ఇతరములు

పైన పద్ధతుల ద్వారా సేకరించిన నిధులను సంఘం తన ఉద్దేశ్యముల సాధన కొరకు వినియోగించవలెను. వెంటనే ఖర్చు చేయవలసిన అవసరం లేని నిధులను ఆం.ప్ర. సహకార సంఘాల చట్టం, 1964కు లోబడి, మహాజన సభ చేసిన తీర్మానం మేరకు సంఘ మేనేజింగ్ కమిటి పెట్టుబడి పెట్టవలెను.

**గమనిక :** సంఘం చేయు మొత్తం అప్పులు సభ్యులు చెల్లించిన వాటాధనం మరియు క్షేమనిధి కలుపగా వచ్చిన మొత్తమునకు రెట్లకు మించి ఉండరాదు. సభ్యేతరులనుండి రిజిస్ట్రారు అనుమతి పొందినవే తప్ప డిపాజిట్లను సేకరించరాదు.

## 17 సంఘ నిర్వహణ :

సంఘ వ్యవహారలను నడిపించుటకై ఆం.ప్ర. సహకార సంఘాల చట్టం మరియు నిబంధనలను అనుసరించి పాలకవర్గ సభ్యులను మహాజనసభ ఎన్నుకుంటుంది. ఎప్పటికప్పుడు మహాజనసభ చేయు తీర్మానాలకు లోబడి సంఘ వ్యవహారాలను నడిపే అధికారం మేనేజింగ్ కమిటీకి ఉండును. కమిటీలో 9 మంది (8+1) ఉండవలెను. ఇందులో ఇద్దరు స్త్రీలు ఉండవలెను. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇద్దరిని పాలకవర్గ సభ్యులుగా రిజిస్ట్రార్ నామినేట్ చేయును.

## 18 పదవీ నిర్వాహకుల ఎన్నిక :

పాలకవర్గ సభ్యులు తమలో నుండి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు కార్యదర్శి మొదలగు పదవులకు ఎన్నుకోవలెను. ప్రభుత్వం తరపున నామినేట్ చేయబడిన డైరెక్టర్లు పదవీ నిర్వాహకుల ఎన్నికల్లో పోటీచేయుటకు గాని లేదా ఓటు చేయుటకు గాని అర్హులు కారు.

## 19 పాలకవర్గపు కాలపరిమితి :

పదవీ స్వీకారం చేసిన తేదీ నుండి 5 సంవత్సరాలు పాలకవర్గం పదవిలో ఉండును. ఆం.ప్ర. సహకార సంఘాల చట్టం, 1964 ప్రకారం రిజిస్ట్రార్ పదవీ కాలాన్ని పొడిగిస్తే తప్ప పాలకవర్గ సభ్యుల పదవీకాలం గడువులోపే ముగియును.

పాలకవర్గంలో ఏదేని కారణం వల్ల ఖాళీ ఏర్పడితే ఆ స్థానమును మిగిలి ఉన్న మిగతా కాలానికి మాత్రమే కో-ఆప్షన్ ద్వారా భర్తీ చేయవలెను. పాలకవర్గ సభ్యులెవరైనను సంఘ కార్యదర్శికి రాజీనామా ఉత్తరమును పంపడం ద్వారా తప్పుకోవచ్చును. అయితే అటిబ్లి రాజీనామా పాలకవర్గం ఆమోదించిన తేదీ నుండి మాత్రమే అములులోనికి వచ్చును. అలాగే రిజిస్ట్రార్‌చే నామినేట్ చేయబడిన పాలకవర్గ సభ్యుడు రిజిస్ట్రార్‌కు తన రాజీనామా లేఖను పంపి, రిజిస్ట్రార్ ఆమోదించిన పిదపనే ఆ రాజీనామా అములులోనికి వచ్చును.

**గమనిక :** పాలకవర్గంలో ఏర్పడిన ఖాళీలు భర్తీ కాకుండా ఉన్నంత మాత్రాన ఆ పాలకవర్గం చేసిన తీర్మానములు చెల్లుబడి కాకుండా ఉండజాలవు.

## 20 పాలకవర్గ సమావేశములు మరియు కోరం :

పాలకవర్గం కనీసం నెలకొకసారి సమావేశం కావాలి. అవసరమనుకుంటే ఎక్కువ సార్లు కూడా నెలలో సమావేశం కావచ్చును. పాలకవర్గ సమావేశానికి హాజరు కావలసిన సంఖ్య (కోరం) అయిదు. పాలకవర్గం ముందుకు వచ్చిన విషయాలన్నీ అధిక సంఖ్యాకుల ఓట్ల ప్రకారం నిర్ణయించబడవలెను. ఓట్లు సమానంగా వచ్చినప్పుడు అధ్యక్షుడు కాస్టింగ్ ఓటు (నిర్ణాయక ఓటు లేదా రెండవ ఓటు)ను కలిగి యుండును.

అధ్యక్షుని అనుమతితో పాలకవర్గం సమావేశములను సంఘ కార్యదర్శి ఏర్పాటు చేయవలెను. పాలకవర్గంలోని అయిదుగురు సభ్యులు లిఖిత పూర్వకంగా కోరినప్పుడుగాని లేదా రిజిస్ట్రార్ కోరినప్పుడుగాని, అట్టి తేదీ నుండి 15 రోజులలోపు పాలకవర్గ సమావేశమును ఏర్పాటు చేయవలెను. అయితే పాలకవర్గ సమావేశం ఏర్పాటుకు కనీసం ఏడు పూర్తిరోజుల వ్యవధితో నోటీసు ఇవ్వవలెను.

**గమనిక :** పాలకవర్గ సమావేశంలో అధ్యక్షుడు / ఉపాధ్యక్షుడు లేదా ఇతర పాలకవర్గ సభ్యుని విషయం చర్చకు వచ్చినప్పుడు సంబంధిత వ్యక్తులు సమావేశం నుండి నిష్క్రమించవలెను.

## 21 పాలకవర్గ సభ్యుల అనర్హతలు :

ఈ దిగువ సూచించిన అనర్హతలు కలిగి ఉన్నా ఏ వ్యక్తి కూడా పాలకవర్గ సభ్యునిగా ఎన్నికవుటకు లేదా పాలకవర్గ సభ్యునిగా



కొనసాగుటకు వీలులేదు.

ఎ) సంఘం నుండి వేతనం పొందుతున్న ఉద్యోగితో లేదా ఆ సంఘం యొక్క ఫైనాన్సింగ్ బ్యాంక్‌లోని ఉద్యోగితో దగ్గరి బంధుత్వం కలిగి ఉనా ;

బి) ఈ సంఘానికి గాని లేదా మరే ఇతర సంఘానికి గాని నగదు రూపంలో లేదా వస్తు రూపంలో మూడు మాసాలకు మించి బకాయిఏడి ఉన్నా ;

సి) సంఘం కుదుర్చుకున్నా ఒప్పందాలతో ప్రత్యక్షంగా లేక పరోక్షంగా సంబంధం కలిగిఉన్నా ;లేక సంఘం యొక్క ప్రైవేటు కొనుగోలు, అమ్మకాలతో సంబంధం కలిగి ఉన్నా ;

డి) చట్టరీత్యా ఇవ్వబడిన డిక్రీ, నిర్ణయం, అవార్డు లేక ఉత్తరువు ఇవ్వబడి బాకీ తీర్చవలసి ఉన్నా ;

ఇ) మతిస్థిమితం లేకపోయినా లేదా సంబంధిత కోర్టు ద్వారా అలా ప్రకటింపబడినా; చేవుడు, మూగ, కుష్టు రోగం లాంటివి కలిగి ఉన్నా ;

ఎఫ్) సంఘ వేతనోద్యోగిగా పనిచేస్తున్నా ;

జి) సభ్యత్వ అనర్హతలు కలిగి ఉన్నా ;

హెచ్) సంఘానికి లేదా సంఘ సభ్యులకు వ్యతిరేకంగా లేదా సంఘం తరపున న్యాయవాదిగా వ్యవహరిస్తున్నా;

ఐ) ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కాలానుగతంగా సహకార సంఘాల చట్టానికి వచ్చే సవరణ ప్రకారం ఇతర అనర్హతలు కలిగి ఉన్నా ;

## 22 పాలకవర్గం యొక్క అధికారములు :

1) సభ్యులను చేర్చుకొనుటకు మహాజనసభకు సిఫారసు చేయుట ;

2) సభ్యులకు వాటాల కేటాయింపు మరియు వాటాల బదిలీ విషయంలో మహాజన సభకు సిఫారసు చేయుట.

3) సెక్షన్ 21 క్రింద అనర్హతకు గురైన సభ్యుల తొలగింపుకు మహాజన సభకు సిఫారసు చేయుట ;

4) సెక్షన్ 21ఎ, 21 ఎఎ, 21 బి క్రింద అనర్హతకు గురైన పాలకవర్గ సభ్యుల తొలగింపుకు మరియు 21బి కింద విరమించుకున్న కమిటీ సభ్యున్ని తిరిగి నియమించుటకు మహాజనసభకు సిఫారసు చేయుట మరియు వివిధ

నివేదికలను మహాజనసభ ముందుంచుట ;

5) రుణములు లేదా డిపాజిట్ల రూపంలో నిధులను సేకరించుట మరియు సేకరించిన నిధులను పెట్టుబడి పెట్టుట ;

6) సభ్యులను చేర్చుకున్న తేదీని అనుసరించి ముఖ్య కార్యనిర్వహణాధికారి సిఫారసుల మేరకు సభ్యులకు రుణములు, అడ్వాన్సులు మంజూరు చేయడంతో పాటు ఇతర సేవలు లేక సౌకర్యములను కల్పించుట ;

7) వార్షిక బడ్జెట్ కేటాయింపులకు లోబడి సంఘ వ్యాపారానికి అవసరమైన నిధులను మంజూరు చేసి, విడుదలచేయుట ;

8) తమ పదవీ కాలపరిమితి ముగియక ముందే సంఘ నిబంధనావళిని అనుసరించి నూతన పాలక మండలికి ఎన్నికలు జరిపించుట ;

9) చట్టంలో పేర్కొన్న ప్రకారం సాధారణ సమావేశాలను నిర్వహించుట ;

10) నిర్ణీత గడువులోగా సంఘ లెక్కలను ఆడిట్ చేయించి, ఆడిట్ రిపోర్టును మహాజనసభ ముందుంచుట ;

11) సంఘ దైనందిన వ్యవహారాలకు సంబంధించి తన నిర్ణయము తీసుకొనుట ;

12) పరిపాలన మరియు ఆ పత్కాల నిధి లభ్యతనుబట్టి మహాజనసభ మరియు రిజిస్ట్రార్ ఆమోదంతో ఉద్యోగుల నియామకం, అర్హతలు, జీతభత్యములను నిర్ధారించుట;

13) సెక్షన్ 51 కింద విచారణ నివేదికనూ, సెక్షన్ 52 లేదా 53 కింద తనిఖీ నివేదికను, సెక్షన్ 50 కింద ప్రత్యేక ఆడిట్ నివేదికను నిర్ణీత గడువులోగా మహాజనసభ ముందుంచుట ;

14) సెక్షన్ 50, 51, 52, 53ల కింద అందజేయబడిన నివేదికల్లో చూపబడిన తప్పులను సరిదిద్దుట.

15) సెక్షన్ 59 కింద సంఘం యొక్క ఎవరేని అధికారిని లేక ఉద్యోగిని పదవినుంచి తొలగించుట ;

16) ఈ చట్టం లేదా ప్రస్తుతం అమలులో ఉన్నా ఏదేని ఇతర చట్టం కింద నేర ప్రవృత్తికి చెందిన అభియోగం మోపబడిన ఎవరేని వ్యక్తిపై దావా వేయుటకు చర్య చేపట్టుట ;

17) అపరాధుల జాబితాను తయారుచేసి, నిర్దేశించిన రీతిలో ప్రచురించి, దానిని మహాజనసభ ముందుంచుట ;

18) రావలసిన రుణములను సమీక్షించి, వాయిదామీరిన రుణములు మరియు అడ్వాన్స్‌ల వసూలుకై న్యాయపరమైన చర్యలు గైకొనుట ;

19) సంఘ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారమును పర్యవేక్షక మండలికి, రిజిస్ట్రారుకు, సంఘం అనుబంధింపబడిన ఆర్థిక బ్యాంక్‌కు మరియు సమాఖ్య సంఘమునకు అందజేయుట ;

20) పాలకవర్గ సభ్యులకు, వారి దగ్గరి బంధువులకు మంజూరు చేసిన అప్పులు మరియు వారు సంఘంతో చేసిన వ్యాపారం, వారితో బకాయి పడిన వారి జాబితా, వారి నుండి బకాయిలను వసూలు చేయుటకు చేపట్టిన చర్యలు మొదలగు వాటిని మహాజన సభ ముందుంచుట ;

21) సంఘ వార్షిక నివేదిక, వార్షిక ఆర్థిక పట్టికలు, వార్షిక ప్రణాళిక మరియు బడ్జెట్‌ను మహాజనసభ ముందుంచుట ;

22) సంఘ సభ్యులు, ఉద్యోగులు, అధికారులకు సహకార విద్య మరియు శిక్షణను అందించుటకు చర్యలు చేపట్టుట ;

23) ఈ క్రింది అంశాలకు సంబంధించిన సమాచారమును, నివేదికలను, వివరణలను తయారు చేయించి మహాజన సభ ముందుంచుట ;

ఎ) ఆస్తుల విక్రయం

బి) నగదు మరియు వస్తు నిల్వలలో లోటు

సి) క్షేమనిధి, ఇతర నిధుల ఏర్పాటుతోపాటు నికర లాభమును వినియోగించుటకై రూపొందించిన ప్రతిపాదనలు,

డి) పారు బాకీల రద్దు,

ఇ) సభ్యత్వం నుండి తొలగింపు,

ఎఫ్) సహకార విద్యానిధి, పరిపాలన మరియు సాదరుఖర్చుల నిధి ఏర్పాటు,

జి) సంఘ ఆశయాలకు విరుద్ధంగా పనిచేసిన సభ్యుల బహిష్కరణ,

హెచ్)ఆర్థిక బ్యాంక్ లేక ఇతర సంఘాలకు సంఘాన్ని అనుబంధించుట;

ఐ) ఆర్థిక బ్యాంక్ లేక ఇతర సంఘములకు ప్రతినిధులను ఎంపికచేయుట ;

జె) పర్యవేక్షక మండలి, అంతర్గత ఆడిటర్ల నియామకం, వారి నివేదికల పరిశీలన, అనువైన చర్యలను చేపట్టుట.

## 23 అధ్యక్షుని అధికారాలు : విధులు :-

1) సంఘ పరిపాలనా నిర్వహణకు సంబంధించి అధ్యక్షుడు సర్వాధికారి :

2) సంఘం యొక్క ఆస్తులు, నగదు తదితర నిల్వలు అధ్యక్షుని ఆధీనంలో ఉండును. ఈ అధికారమును అధ్యక్షుడు కార్యదర్శికి అప్పగించవచ్చును.

3) సంఘం పేరిట వ్రాయబడు పత్రములు, దస్తావేజులు మొదలగునవి సంఘ అధ్యక్షుని తరపున వ్రాయవలెను.

4) సంఘ కార్యదర్శి లేనప్పుడు సంఘ పుస్తకములు వ్రాసి ఉంచవలసిన బాధ్యత అధ్యక్షునిదే ;

5) కార్యదర్శితో పాటు సంఘంలో వ్రాసి ఉంచిన పుస్తకములలోని అంశములను అధ్యక్షుడు కూడా ధృవీకరించవలెను.

## 24 ఉపాధ్యక్షుడు :-

సంఘాధ్యక్షుడు మూడు మాసములకు మించి సంఘ విధులకు హాజరుకానపుపడు అధ్యక్షుని అధికారాలు తాత్కాలికంగా ఉపాధ్యక్షునికి సంక్రమించును. అధ్యక్షుడు మరణించినా లేదా రాజీనామాచేసినా తిరగి నూతనముగా అధ్యక్షుడు ఎన్నుకోబడే వరకు, అధ్యక్షుని అధికారాలు ఉపాధ్యక్షునికి సంక్రమించును.

## 25 కార్యదర్శి అధికారాలు మరియు బాధ్యతలు :-

ఎ) అధ్యక్షుని అజమాయిషీకి లోబడి కార్యదర్శి సంఘ పరిపాలన మరియు నిర్వహణకు సంబంధించిన అధికారములు కలిగి ఉండును. సంఘం తరపున వ్యాజ్యములు వేయుటకు గాని లేక సంఘంపై వేయబడిన వ్యాజ్యములను ఎదుర్కొనుటకు గాని కార్యదర్శికి అధికారం కలదు. సంఘం పేర వ్రాయబడు పత్రములు, దస్తావేజులు/ అధ్యక్షుడు మరియు కార్యదర్శి ఆధీనంలో ఉండును.

బి) పాలకవర్గం లేదా అధ్యక్షుడు దఫదఫాలుగా దత్తంచేయు అధికారాలను కార్యదర్శి చెలాయించును.



సి) పాలకవర్గం వారు నిర్ణయించిన పరిమితులకు లోబడి బ్యాంక్ ఖాతాలపై లావాదేవీలు జరుపుటకు అధికారం ఉండును.

డి) 1. సంఘమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరములు నడుపుటకు అధికారము మరియు ఖాతాల పుస్తకములను, రిజిష్టర్లను వ్రాయించుటకు బాధ్యత కలిగి ఉండును.

2. ఉపనిబంధనల మేరకు సంఘ వ్యాపారాన్ని నిర్వహించవలెను.

3. డిపాజిట్లను సేకరించుటకు, సేకరించిన డిపాజిట్లకు సంబంధించి రూపొందించబడిన నిబంధనల మేరకు డిపాజిట్ సర్టిఫికేట్‌లను జారీచేయుటకు మరియు గడువు ముగిసిన డిపాజిట్ మొత్తాలను వడ్డీతో సహా చెల్లించుటకు అధికారం కలిగి ఉండును.

4. బడ్జెట్ కేటాయింపులకు లోబడి, ప్రతి పద్దుకు పాలకవర్గం నిర్ణయించిన పరిమితులకు లోబడి, కంటెంజెంట్ (చిల్లర) ఖర్చులను చేయుటకు అధికారం కలిగి ఉండును.

5. సంఘ సభ్యత్వం కోరే అభ్యర్థుల నుండి దరఖాస్తులను తీసుకొని, వాటిని రికార్డు చేసి, పాలకవర్గమునకు సమర్పించవలెను.
పాలకవర్గ నిర్ణయాన్ని చట్టం నిర్దేశించిన గడువులోపల దరఖాస్తు దారులకు తెలియజేయవలెను.

6. సంఘమునకు సభ్యులు చెల్లించిన మొత్తములకు సంఘం పేరున ఉండే రశీదాలు ఇవ్వవలెను.
(సంఘం పేర ఇవ్వబడే రశీదులు, ధృవపత్రాలు, బాండ్లు మొదలగు వాటిపై కార్యదర్శితోపాటు పాలకవర్గంలోని ఇద్దరు సభ్యులు, ప్రత్యేకించి ఆ ఇద్దరిలో ఒకరు అధ్యక్షుడు లేక ఉపాధ్యక్షులు సంతకం చేయవలెను)

7. సంఘ వ్యాపార నిర్వహణకు సంబంధించిన ఓచర్లను, రశీదులను, ఆస్తి అప్పుల పట్టికను, ఇతర అవసరమైన పత్రములను లేక నివేదికలను తయారుచేయుటకు కార్యదర్శి బాధ్యుడై యుండవలెను.

8. రిజిస్ట్రార్‌చే కోరబడు ఇతర పత్రములు, పట్టికలు, నివేదికలు తయారు చేయించి పంపించు బాధ్యత కార్యదర్శిపై కలదు.

9. మహాజన సభ జరుపుటకు ముందు మరియు ఎన్నికలో జరుపుటకు ముందు బైలాలో నిర్దేశింపబడిన రీతిలో ఓటు హక్కు కలిగిన లేదా ఓటు హక్కులేని సభ్యుల జాబితాను తాయారుచేసి పాలకవర్గం అనుమతితో సంఘ ముఖ్య కార్యాలయం మరియు దాని శాఖల నోటీస్ బోర్డులందు ఉంచవలెను.

26 **మహాజన సభ అధికారాలు :-**

సంఘంపై తుది అధికారం మహాజనసభ (సర్వ సభ్య మండలి) పరమై ఉండును. అయితే సహకార సంఘాల చట్టం, నిబంధనలు, బైలాల ద్వారా పాలకవర్గానికి గాని లేదా సంఘం యొక్క ఏ ఇతర అధికారికి గాని సంక్రమించిన అధికారాలను వినియోగించుటకు మహాజనసభ తన అధికారాలతో భంగం కలిగించరాదు. సంఘ వ్యవహారాలను పరిష్కరించుటకు పాలకవర్గము సహకార సంవత్సరంలో రెండు పర్యాయాలు మహాజనసభను విధిగా సమావేశపర్చవలెను.

ఈ చట్టంలోని ఇతర నిబంధనలకు లోబడి సర్వసభ్య మండలికి ఈ క్రింది అధికారాలు ఉండును.

1) సభ్యులను చేర్చుకొనుటకు మరియు తొలగించుట; కమిటీ సభ్యుల ఎన్నిక మరియు తొలగించుట ;
2) రిజిస్ట్రార్‌కు వార్షిక నివేదికలు సమర్పించుట ;
3) ఆడిట్ రిపోర్ట్, వార్షిక నివేదికల పరిశీలన ;
4) నికర లాభాలను పరిష్కరించుట ;
5) నిబంధనావళి సవరణ ;
6) సభ్యుని బహిష్కరించుట ;
7) ఆదాయ వ్యయాలకు, సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ఆమోదించుట ;
8) ఆర్థిక సహాయం, చేయుబ్యాంక్‌కు లేదా ఇతర సంఘాలకు సంఘాన్ని అనుబంధీకరించుట ;
9) ఫైనాన్సింగ్ బ్యాంక్ లేక ఇతర సొసైటీలకు తమ సొసైటి తరపున ప్రతినిధులను ఎంపిక చేయుట
10) సంఘమునకు మంజూరు చేయబడిన అప్పులను, అడ్వాన్సులను, సమీక్షించుట ; మరియు పాలకవర్గ సభ్యులు లేక వారి దగ్గరి బంధువులకు ఇవ్వబడిన అడ్వాన్సులు, అప్పులను సమీక్షించుట ; వారు సంఘముతో జరిపిన వ్యాపారమును సమీక్షించుట; వారి నుండి సంఘానికి బకాయిలు ఉన్నట్లయితే ఆ విషయమును రిజిస్ట్రార్‌కు రిపోర్టు చేయుట
11) అంతర్గత ఆడిటర్లను నియమంచుట ;
12) అంతర్గత ఆడిటర్ల నివేదికను పరిశీలించుట ;
13) సహకార విద్యానిధిని ఏర్పాటు చేయుట ;
14) సెక్షన్ 50 క్రింద ప్రత్యేక ఆడిట్ నివేదికను, సెక్షన్ 51 కింద చేయబడిన విచారణ నివేదికను, సెక్షన్ 52,53ల క్రింద చేయబడిన తనిఖీ నివేదికలను పరిశీలించుట.
15) పారుబాకీలపై నిర్ణయం తీసుకొనుట ;
16) సరుకు మరియు నగదు నిల్వలలోని లోటును భర్తీ చేయుటకు ఏర్పాట్లు చేయుట;
17) పర్యవేక్షక మండలిని ఏర్పాటు చేయడం, దాని విధులు, బాధ్యతలను నిర్ధారించడం మరియు దాని నివేదికలను పరిశీలించుట ;
18) సంఘ ఆస్తులు, అప్పుల బదలాయింపు, సంఘ విభజన లేక మరొక సంఘంలో విలీనంపై నిర్ణయం తీసుకొనుట ;
19) పాలకవర్గ సభ్యుల సమావేశపు హాజరును సమీక్షించుట ;
20) సభ్యత్వమును సమీక్షించుట ;
21) బకాయిలను మరియు బకాయిదారులను సమీక్షించుట ;
22) బకాయిలను మరియు బకాయిదారులను సమీక్షించుట ;
23) సిబ్బంది నియమావళిని, వారికి చెల్లించాల్సిన జీతభత్యములను మరియు సాదరు ఖర్చులను పరిపాలన మరియు కాంటెంజెంట్ నిధికి లోబడి ఆమోదించి రిజిస్ట్రార్ ఆమోదమునకు పంపుట ;

పై 8,9 అంశములకు సంబంధించిన అధికారములను మహాజన సభ పాలకవర్గమునకు దత్తం చేయవచ్చును.

## 27. మహాజన సభ సమావేశం :

అ) సంఘ మహాజనసభను పాలకవర్గం ఎప్పుడైనను ఏర్పాటుచేయవచ్చును. అయితే ప్రతి సహకార సంవత్సరంలో అర్ధసంవత్సరానికొకటి చొప్పున రెండు మహాజనసభ సమావేశాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయవలెను.

ఆ) కనీసం 15 రోజుల ముందుగా మహాజన సభ సమావేశపు నోటీసు, కాలము, స్థలము, తేది మొదలగు వివరాలతో పంపవలెను. అట్టి నోటీసును సభ్యులకు సంఘ వ్యవహారిక విస్తీర్ణంలోని అన్ని గ్రామాలలో దండోరా వేయుట వ్యావహారిక విస్తీర్ణంలోని అన్ని గ్రామాలలో దండోరా వేయుట ద్వారా కాని, వ్యక్తిగతంగా లేఖలను అందజేయుట ద్వారాగాని, లేక సర్టిఫికెట్ ఆఫ్ పోస్టింగ్ ద్వారాకాని తెలియపరచవలెను.

ఇ) మహాజనసభ సమావేశానికి కనీస హాజరు (కోరం) మొత్తం సభ్యులలో 10వవంతుగా ఉండవలెను.

ఈ) మహాజన సభ సమావేశానికి అధ్యక్షుడు గాని, ఉపాధ్యక్షుడు గాని, వారు లేని పక్షంలో సమావేశానికి హాజరైన వారిచే తాత్కాలికంగా ఎన్నుకొనబడిన వేరొక సభ్యుడు గాని అధ్యక్షత వహించవలెను.ః

ఉ) ఏదేని తీర్మానంపై ఓట్లు సమానంగా వచ్చినప్పుడు సభాధ్యక్షునికి కాస్టింగ్ ఓటు (రెండవ ఓటు) ఉండును.

28. **ఓటు హక్కు :** ఏ సభ్యుడైనా ఒక సహకార సంవత్సరంలో బైలాలో నిర్దేశించిన లేదా పాలకవర్గం నిర్ణయించిన కనీస వ్యాపారం చేయడంలో లేదా సేవలు పొందడంలో విఫలమైన ఎడల ఎన్నికలలో పోటీచేయుటకు గాని లేదా ఓటు చేయుటకు గాని అర్హుడు కాదు.

ఈ క్రింది అర్హతలు కలిగిన వారు మాత్రమే ఓటు హక్కు కలిగి ఉంటారు.

1. కనీసం మూడు వందల రూపాయల వాటాధనం/తన పేరుమీద కలిగి ఉండాలి.
2. సంఘంలో సభ్యునిగా ప్రవేశించిన తేదీ నుండి ఎన్నికల అథారిటీచే ఎన్నికల ప్రకటన వెలువడే తేదీ వాటి వారకు 30 రోజుల పాటు నిరవధిక కాలం పాటు సంఘ సభ్యుడిగా ఉండవలెను.
3. సంఘానికి చెల్లించవలసిన సొమ్ము మూడు సమాసములకు మించి బకాయి పడి ఉంచరాదు. అయితే బకాయిదారుల జాబితాను తయారుచేసి సంఘ మహాజనసభ జరుగుటకు ముందు మరియు ఎన్నికలకు ముందు సంఘ కార్యాలయపు నోటీసు బోర్డునందు ప్రకటించాలి.

## 28 ఎ) పాలకవర్గ సమావేశాలకు హాజరు :

పాలకవర్గ సభ్యులు పాలకవర్గ సమావేశాలకు వరుసగా మూడు సార్లు హాజరుకాని ఎడల తమ పాలకవర్గ సభ్యుత్వాన్ని కోల్పోవుదురు. అయితే పాలకవర్గం సమంజసమని భావిస్తే అలా పదవిని కోల్పోయిన సభ్యుడిని అతని పదవీకాలంలో ఒకసారి మాత్రం మహాజనసభ అనుమతితో సభ్యునిగా కొనసాగించవచ్చు.

### బి) సమావేశములకు కోరం :

1. సంఘ మహాజన సభ సమావేశాలకు మొత్తం సభ్యులలో పదవ వంతు హాజరు ఉంటేనే కోరం ఉన్నట్లుగా పరిగణింపబడుతుంది.
2. పాలక మండలి సమావేశములకు సంబంధించి మొత్తం సభ్యులలో మెజారిటీ సభ్యులు హాజరైతేనే కోరం ఉన్నట్లుగా పరిగణింపబడుతుంది.

**29) సభ్యుని బహిష్కరణ :** ఏదేని సభ్యుడు సంఘాన్ని మోసం చేసినా లేక సంఘ ప్రయోజనాలకు భంగం వాటిల్లేలా నడచుకున్నా లేక అతని స్వభావం సంఘ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా ఉంటే అతనిని తొలగించవలసిన అవసరముందని భావించినా మహాజన సభ ఆ సభ్యున్ని బహిష్కరించవచ్చు. అయితే మహాజన సభకు హాజరై, ఓటు చేసిన 2/3 వంతుకు తగ్గని సభ్యులు తీర్మానం చేయాల్సి ఉంటుంది. సభ్యునికి అతని అభ్యర్థనను తెలుపుకునే అవకాశము ఇచ్చిన పిదపనే బహిష్కరించాలి. సభ్యున్ని బహిష్కరించాలన్న ప్రతిపాదనకు రిజిస్ట్రార్ అనుమతి పొందాలి.

ఆ విధంగా తొలగింపబడిన సభ్యునకు సంఘం ఇవ్వవలసిన యావత్తు సొమ్మును, అతని నుండి సంఘానికి రావలసిన మొత్తాన్ని మినహాయించుకొని మిగతా సొమ్మును ఇచ్చివేయవలెను. అయితే సంఘం చెల్లించవలసిన రుణములకు బైలాలో చెప్పబడిన ప్రకారం తొలగించబడిన సభ్యుడు తనను తొలగించిన తేదీ నుండి రెండు సంవత్సరముల

వరకు పూచీ వహించవలసి ఉండును.

**30) ఉద్యోగుల సర్వీసు నిబంధనలు :–** ఉద్యోగులను భర్తీచేసే విధానం, సర్వీస్ నిబంధనలు, భర్తీచేసే అధికారి, పేస్కేళ్ళు మరియు అలవెన్సులు, క్రమశిక్షణా చర్యలకు సంబంధించిన విధానము మొదలైన అంశాలకు సంబంధించి సంఘ పాలకవర్గం ప్రత్యేక నిబంధనలకు రూపొందించి, మహాజనసభ మరియు రిజిస్ట్రార్ ఆమోదముతో అమలు చేయవలెను. ఈ విధంగా రూపొందించబడిన ఉప నిబంధనలు సంఘ మినిట్స్ పుస్తకంలో చేర్చబడవలెను.

బైలాల సవరణ : సంఘం తన ప్రస్తుత బైలాలలో కొన్ని మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరముందని భావిస్తే ఆం.ప్ర. సహకార సంఘాల చట్టం, 1964 మరియు నిబంధనలకు లోబడి జనరల్ బాడీ ఆమోదంతో చేసుకోవచ్చు. అయితే అలా సవరించబడిన నిబంధనావళిని రిజిస్ట్రేషన్ నిమిత్తం రిజిస్ట్రారుకు పంపవలెను. రిజిస్ట్రార్‌కు పంపే దరఖాస్తుపై సంఘ అధ్యక్షునితో పాటు మరో ఇద్దరు పాలకవర్గ సభ్యులు సంతకం చేయవలెను. దరఖాస్తులో ఈ దిగువ సూచించిన వివరములు ఉండవలెను.

1. సవరణలను ఆమోదించిన జనరల్‌బాడీ సమావేశం జరిగిన తేది.
2. జనరల్ బాడీ సమావేశానికి ఎన్ని రోజులు ముందుగా సభ్యులకు నోటీసు పంపిన అంశం.
3. జనరల్ బాడీ సమావేశం జరిగిన తేదీ నాటికి మొత్తం సంఘ సభ్యుల సంఖ్య
4. సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య
5. సవరణలకు ఆమోదం తెలిపిన సభ్యుల సంఖ్య

నిబంధనావళిలో సవరణలను మహాజనసభ ఆమోదించిన 30 రోజుల లోపల ఆ తీర్మానమును రిజిస్ట్రార్‌కు పంపవలెను.

## 31) సభ్యేతరులతో వ్యాపారము :

సంఘ సభ్యేతరులతో కూడా వ్యాపారం చేయవచ్చును. కాని సభ్యేతరులు వారి కొరకు నిర్ణయింపబడిన సంఘ సేవలను పొందుటకు మాత్రమే అర్హులు. సభ్యేతరులకు సంఘం సంపాదించిన లాభంలో వాటి పొందుటకు గాని, సంఘ సమావేశంలో లేదా ఎన్నికలలో పాల్గొని ఓటు వేయుటకు గాని, ఎన్నికలలో పోటీ చేయుటకు గాని ఎలాంటి హక్కులు ఉండవు.



## 32) లాభముల పంపిణి :

చీఫ్ ఆడిటర్ గాని, ఆయననే అధికారమీయబడిన అధికారి గాని ఆడిట్ సర్టిఫికేట్‌ను జారీ చేసిన తరువాత లాభములను ఈ దిగువచూపిన విధంగా పంపిణీ చేయవలెను.

1. రూల్ 36 (ఏ)లో నిర్ణయించిన గరిష్ట పరిమితికి లోబడి ప్రతి సంవత్సరం స్థూల లాభం లేక స్థూల ఆదాయంలోని ఒక శాతాన్ని సహకార విద్యానిధికి జమ చేయవలెను. దానిలో 30 శాతం ప్రతి సంవత్సరం ఆడిట్ నివేదిక అందిన 30 రోజులలోగా లేదా అక్టోబర్ 31వ తేదీలోగా ఏది ముందు అయితే ఆ తేదీలోపల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్‌కు చెల్లించాలి. మిగిలిన 70 శాతంలో 50 శాతం సభ్యుల విద్యకు, 20 శాతం సిబ్బంది శిక్షణకు వినియోగించవలెను.

2. సంఘం ఒక సంవత్సరంలో స్థూల లాభంలో 30 శాతానికి మించకుండా లేదా నిర్వహణ మూలధనంలో 2 శాతం ఇందులో ఏది తక్కువైతే ఆ మొత్తమును తన ఉద్యోగుల జీతభత్యములు మరియు కంటింజెంట్ కొరకు "పరిపాలన మరియు కంటింజెంట్ విధి"కి జమ చేయవలెను.

3. నికరలాభంలో 25 శాతానికి తగ్గకుండా క్షేమనిధికి జమచేయవలెను.

4. నికరలాభంలో మహాజనసభ నిర్ణయించిన మొత్తమును 5 శాతానికి తగ్గకుండా 10 శాతం వరకు పారుబాకీల నిధికి తప్పక జమచేయవలెను.

5. మిగిలిన దానిలో గత సంవత్సరం మార్చి 31వ తేదీన తమ ఖాతాలో నిల్వ ఉన్న సభ్యుల వాటాధనంపై 15 శాతానికి తక్కువ కాకుండా డివిడెండ్‌ను పంచవలెను.

6. మహాజనసభ పాలకవర్గం సిఫారసుపై సంఘ సిబ్బందికి ఒక నెలజీతం మొత్తానికి మించకుండా బోనస్ చెల్లించవచ్చును.

7. లాభంలో 10 శాతానికి మించకుండా సాముదాయక ప్రయోజన నిధికి జమకట్టవచ్చును. ఈ మొత్తమును ఆంధ్రప్రదేశ్ హిందూమత సంస్థల మరియు దేవాదాయ చట్టం 1987లోని సెక్షన్ 2లో నిర్దేశించిన ఉద్దేశ్యములకు వినియోగించవచ్చును.

8. లాభంలో 10 శాతానికి మించని మొత్తమును మహాజనసభ వారి నిర్ణయానుసారంభవన నిదికి చేర్చవచ్చును.

9. ఇంకనూ పంపిణీ కాకుండా మిగిలిఉన్న లాభాన్ని సంక్షేమ నిధికి

జమకట్టవలెను.

**33) క్షేమనిధి :** అనుకోని నష్టాలను ఎదుర్కొనుటకు మాత్రమే ఏర్పాటు చేయబడే క్షేమనిధిపై సభ్యులకు ఎలాంటి హక్కు ఉండదు. అయితే సంఘ నష్టాలను భర్తీ చేయాలనుకుంటే రిజిస్ట్రార్ అనుమతితో ఈ క్షేమ నిధిని వాడుకోవచ్చు. ఒకవేళ సంఘం రద్దయితే ఈ క్షేమనిధిని లిక్విడేటర్ వశం చేయవలెను.

**గమనిక :** సంఘం నుండి రావలసిన మొత్తాలను ఎవరేని సభ్యుడు భారత కాలదోష చట్టం ప్రకారం గడువులోపల తీసుకోనట్లయితే ఆ మొత్తాలను కూడా క్షేమనిధికి జమచేయవలెను.

**34) బకాయిదారుల జాబితా ప్రకటన :**

సంఘ కార్యదర్శి ప్రతి అర్ధ సంవత్సరం ప్రారంభమగుటకు ముందు అనగా ఏప్రిల్ మరియు అక్టోబర్ మాసములందు సంఘానికి సభ్యులనుండి రావలసిన మొత్తాల జాబితా తయారుచేసి, అట్టి మొత్తాలను సకాలంలో చెల్లించవలసినదిగా బకాయిదారులైన సభ్యులకు నోటీసు జారీచేయవలెను. గడువులోపల చెల్లించని సభ్యుల జాబితాను సంఘ ముఖ్య కార్యాలయమునందు అంటించవలెను. తదుపరి పాలకవర్గ సమావేశంలో బకాయిదారుల జాబితాపై చర్చించడంతోపాటు, మహాజనసభలో వారి పేర్లను చదివి వినిపించవలెను.

**35) సభ్యుల జాబితా :**

సహకార సంవత్సరం చివరిరోజున సంఘంలో ఉన్న సభ్యుల వివరాలను తెలియపరిచే జాబితాను సహకార సంవత్సరం ముగిసిన నెలరోజుల లోపు తయారుచేయవలెను. అందులో ప్రవేశ సంఖ్య, సభ్యునిపేరు, తండ్రిలేక భర్త పేరు, చిరునామా పొందుపరచవలెను. సభ్యులలో ఎవరైనా అట్టి జాబితాను పరిశీలించదలచుకుంటే సంఘ పనివేళల్లో వారిని అందుబాటులో ఉంచవలెను. జాబితానకలును ఎవరేని సభ్యుడు కోరితే నిర్ణీత రుసుమును వసూలు చేసిన పిదప కార్యదర్శి విధిగా ఇవ్వవలెను.

**36) నివేదికలు :** సంఘం ప్రతి సంవత్సరం రిజిస్ట్రార్ సూచించిన పద్ధతిలో ఈ క్రింది నివేదికలను తయారుచేయవలెను.

ఎ) జమా ఖర్చుల పట్టిక
బి) లాభనష్టాల పట్టిక
సి) ఆస్తి అప్పుల పట్టిక
డి) రిజిస్ట్రార్‌చే సందర్భానుసారంగా కోరబడే ఇతర నివేదికలు

పై నివేదికల నకలును సహకార సంవత్సరం ముగిసిన పిదప 15 రోజులలోగా రిజిస్ట్రార్‌కు సమర్పించవలెను.

సమాచారాన్ని సభ్యులకు అందుబాటులో ఉంచుట : ఆం.ప్ర.సహకార సంఘాల చట్టం 1964, నిబంధనలు 1964, సంఘ బైలాల ప్రతులను మరియు చివరిసారి ఆడిట్ చేయబడిన సంఘం ఆస్థి అప్పుల పట్టిక, లాభనష్టాల పట్టిక తదితరాల ప్రతులను సంఘంలో ఉండునట్లు చూడవలెను. సంఘ పనివేళల్లో సభ్యులెవరైనా పై వాటిని పరిశీలించుకుంటే అనుమతించవలెను.

**37) సంఘ ఆవరణ :** సంఘం తన ఆవరణను తన వ్యాపార నిమిత్తమే తప్ప ఇతర పనులకు వినియగించరాదు.

**38) గల్లంతైన ఆస్తులు లేదా పారు బాకీలను రద్దుచేయుట :**

సంఘానికి చెందిన ఏదేని ఆస్తి దొంగిలింపబడినా లేదా మరేవిధంగానైనా గల్లంతైనా, అట్టి ఆస్తి తిరిగి లభించే అవకాశం లేదని భావించిన సందర్భంలో, అదే విధంగా అప్పులు పారుబాకీలుగా మారిన సందర్భంగా అట్టి వాటిని సందర్భాన్ని బట్టి ఆర్థిక బ్యాంక్ అనుమతితో లేదా రిజిస్ట్రార్ అనుమతిలో మహాజనసభ రద్దు చేయవచ్చును.